క్లుప్తంగా

దత్తాత్రేయస్వామికి విశేష పూజలు



శ్రీశైలంటెంపుల్: లోక కల్యాణం కోసం గురువారం సందర్భంగా శ్రీశైలదేవస్థానం ఆధ్వర్యంలో ఆలయ ప్రాంగణంలోని త్రిఫల వృక్షం కింద వెలసిన శ్రీదత్తాత్రేయస్వామికి విశేషపూజలను దేవస్థానం అర్చకులు నిర్వహించారు. పూజా కార్యక్రమాలు నిర్విఘ్నంగా జరిగేందుకు ముందుగా మహాగణపతి పూజ జరిపించారు. అనంతరం దత్తాత్రేయస్వామికి అభిషేకాది, అర్చనలు చేసి ప్రసాద వితరణ గావించారు.

క్రీడలతో ఉజ్వల భవిష్యత్తు



విద్యార్థి విశ్వనాథ్ ఆనంద్‌తో ఉపాధ్యాయ బృందం

కొత్తపల్లి: విద్యార్థులకు క్రీడలతో ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని హెచ్ఎం టి.మంగన్న, వ్యాయామ ఉపాధ్యాయుడు చంద్రశేఖర్ అన్నారు. రాష్ట్ర స్థాయి ఖోఖో క్రీడా పోటీలలో ఉత్తమ ప్రతిభ కనపరిచిన 8వ తరగతి విద్యార్థి విశ్వనాథ్ ఆనంద్‌ను గురువారం మండలంలోని దుద్యాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో అభినందించారు. ఆయన మాట్లాడుతూ ఈనెల 19, 20, 21 తేదీల్లో చిత్తూరు జిల్లా బంగారుపాలెంలో జరిగిన అండర్‌– 14 ఖోఖో పోటీల్లో విశ్వనాథ్ ఆనంద్ ప్రతిభ కనబరిచి ఏపీ స్కూల్‌గేమ్స్ ఫేడరేషన్ నుంచి మెరిట్ సర్టిఫికెట్ పొందాడన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు కృష్ణమోహన్, శంకర్, భారతి, వసుంధర, నూర్జహాన్ పాల్గొన్నారు.

గుడి తొలగించకుండా హైకోర్టు స్టే



హైకోర్టు స్టే కాపీలను చూపుతున్న బొల్లవరం గ్రామస్తులు

నందికొట్కూరు రూరల్ : నందికొట్కూరు మండల పరిధిలోని బొల్లవరం గ్రామంలో ఉన్న అతిపురాతనమైన శ్రీ వేణు గోపాల స్వామి దేవాలయాన్ని తొలగించరాదని హై కోర్టు స్టే ఇచ్చినట్లు గ్రామస్తులు డాక్టర్ వీరం మురళీధరరెడ్డి, వీరం రామేశ్వరరెడ్డి తెలిపారు. గురువారం వారు మాట్లాడుతూ నేషనల్ హైవే 340సీ నిర్మాణంలో దేవాలయాన్ని తొలగించకుండా ఉండాలని ఉన్నతాధికారులకు ఎన్నిసార్లు తెలిపినా ఫలితం లేకపోవడంతో హైకోర్టులో రిట్ పిటిషన్ దాఖలు చేశామన్నారు. కోర్టు గుడి నిర్మాణాన్ని తొలగించకుండా ఉండాలని స్టే ఇచ్చినట్లు వెల్లడించారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి గ్రామస్తులు, భక్తుల మనోభావాలు దెబ్బతినకుండా గుడిని పరిరక్షించాలని కోరారు.

బాలుడి ఆచూకీ కోసం కేసీ వెంట గాలింపు

జూపాడుబంగ్లా: పగిడ్యాల మండలం ముచ్చుమర్రి గ్రామం బుధవారం వద్ద కేసీ కాల్వలో ఈత కొడుతూ గల్లంతయిన సూర్యం దేవేంద్ర(13) కోసం బంధువులు కేసీ కాల్వ వెంట లాకిన్స్‌లా వరకు గాలింపు చేపట్టారు. అలాగే మంగళవారం కర్నూలు వినాయక ఘాట్ వద్ద కేసీ కాల్వలో ఈతకొడుతూ మునిగిపోయిన శివ(26) అనే యువకుని కోసం అతని బంధువులు కేసీ కాల్వ వెంటగాలింపు చేపట్టారు. జూపాడుబంగ్లా లాకులు, శాంతినిలయం లాకుల వద్ద బంధువులు కాపలా కాస్తున్నారు. కేసీ కాల్వ వెంట వెళ్లే వారికి ఏమైనా ఆచూకీ లభిస్తే తమకు సమాచారం ఇవ్వాలని కోరుతూ కన్నీటిపర్యంతం అవుతున్నారు.

హెచ్‌ఐవీపై అవగాహన అవసరం



ర్యాలీ నిర్వహిస్తున్న ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులు

నందికొట్కూరు: హెచ్ఐవీ, ఎయిడ్స్ వ్యాధిపై ప్రతి ఒక్కరికీ అవగాహన ఎంతో అవసరమని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఆర్. సునీత అన్నారు. గురువారం పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల నుంచి అంబేడ్కర్ సర్కిల్, ఆర్టీసీ బస్టాండ్, పటేల్ సెంటర్ ప్రాంతాల్లో విద్యార్థులు ర్యాలీ నిర్వహించారు.గవర్నమెంట్ ఆస్పత్రి ఐసీటీసీ కౌన్సిలర్ జగదీష్, అధ్యాపకులు తాజుద్దీన్, రఘుపతి రెడ్డి, రామకృష్ణ య్య, గోవిందరాజులు, ఖాజాహుసేన్ పాల్గొన్నారు.

వేతనాలు పెంచాలి

ఆత్మకూరు: కేంద్రరాష్ట్ర ప్రభుత్వాలకు అంగన్‌వాడీ వర్కర్ల, హెల్పర్ల వేతనాలు పెంచాలని అంగన్‌వాడీ వర్కర్లు, హెల్పర్స్ యునియన్ కార్యదర్శి మంజుల డిమాండ్ చేశారు. పట్టణంలోని సుదర్శన వర్మభవనంలో గురువారం రౌండ్‌టేబుల్ సమావేశం నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ వేతనాలు పెంచాలని, పెండింగ్‌లో ఉన్న బిల్లులు మంజూరు చేయాలని కోరారు. కార్యక్రమంలో ఆ సంఘం నాయకురాలు వెంకటలక్ష్మి, విజయలక్ష్మి, రామ్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు.



పాములపాడులో సంక్షేమ బోర్డు ఆవిష్కరిస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు,



మల్యాలలో పల్లెకు పోదాం కార్యక్రమం నిర్వహిస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు,



ఎదురుపాడు గ్రామంలో జెండా ఎగురవేస్తున్న దృశ్యం,



నాగలూటిలో మాట్లాడుతున్న జెడ్పీటీసీ యుగంధర్‌రెడ్డి

బడుగు, బలహీన వర్గాల సంక్షేమమే ధ్యేయం

- పేదల బతుకులు బాగుపడేలా జగనన్న పాలన
- గ్రామాల్లో ఏపీకి జగన్ ఎందుకు కావాలి కార్యక్రమం

నందికొట్కూరు: బడుగు, బలహీన వర్గాల సంక్షేమమే రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ధ్యేయమని చైర్మన్ దాసి సుధాకర్‌రెడ్డి అన్నారు. గురువారం పట్టణంలోని 9వ సచివాలయం పరిధిలో 15, 18, 29వ వార్డుల్లో ఆంధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకు కావాలి అనే కార్యక్రమం నిర్వహించారు. మున్సిపల్ అధికారులు, పార్టీ శ్రేణులు, ప్రజాప్రతినిధులు ఆయా కార్యక్రమాల్లో పాల్గొని వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో చేకూరిన లబ్ధిని ప్రజలకు వివరించారు. గత చంద్రబాబు ప్రభుత్వానికి, వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వానికి గల తేడాను వివరించి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని మరోసారి ఆశీర్వదించాలని కోరారు. 09వ సచివాలయ పరిధిలో లబ్ధిదారులకు డీబీటీ–నాన్ డీబీటీ కింద రూ.15,83,71,648, అభివృద్ధి పనులకు రూ.9,40,29,985 (మొత్త రూ. 25,24,01,633) ప్రభుత్వం ఖర్చు చేసిందని వివరించారు. కార్యక్రమంలో మార్కెట్ యార్డు చైర్‌పర్సన్ షేక్ రహత్, మున్సిపల్ కమిషనర్ కిషోర్, వైస్ చైర్మన్ ప్రశాంతి, కౌన్సిలర్లు కృష్ణవేణి, హమీద్, లాలు, అబ్దుల్ రవూఫ్, జేసీఎస్ కన్వీనర్ అబుబక్కర్, వైఎస్సార్‌సీపీ పట్టణ అధ్యక్షుడు మన్సూర్, నాయకులు ఉస్మాన్‌బేగ్, ఉపేంద్రారెడ్డి, జబ్బార్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రానికి మళ్లీ జగనన్నే సీఎం

పాములపాడు: రాష్ట్రానికి మళ్లీ ముఖ్యమంత్రిగా జగనన్నే కావాలని వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు రామలింగేశ్వరరెడ్డి అన్నారు. గురువారం మండల కేంద్రంలోని సచివాలయం వద్ద సర్పంచు మేకల బాగ్యమ్మ అధ్యక్షతన పల్లెకు పోదాం కార్యక్రమం నిర్వహించారు. ఎంపీటీసీ సభ్యురాలు రమాదేవితో కలిసి ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాల డిస్ ప్లే బోర్డును ఆవిష్కరించారు. పాములపాడులో ప్రజలకు ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాల ద్వారా రూ.32,30,98,516 లబ్ధి చేకూరిందని ఈఓపీఆర్డీ శ్రీనివాసులు నాయుడు వివరించారు. కార్యక్రమంలో సర్పంచులు మిట్టకందాల చింతల నారాయణ, తుమ్మలూరు వరప్రసాద్, ఎంపీటీసీ చెలిమిల్ల సురేష్, సొసైటీ చైర్మన్ గడ్డ క్రిష్ణారెడ్డి, జేసీఎస్ మండల కన్వీనర్ నాగరాజు, సొసైటీ డైరెక్టర్లు బాలసుబ్బారెడ్డి, గోపాల్, మాజీ ఎంపీటీసీ చౌడయ్య, మాజీ సొసైటీ చైర్మన్ రమణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



నందికొట్కూరులో సంక్షేమ బ్రోచర్ విడుదల చేస్తున్న మున్సిపల్ చైర్మన్ దాసి సుధాకర్‌రెడ్డి, నాయకులు

జగనన్న పాలనలో పేదలకు మేలు

నందికొట్కూరు రూరల్ : ముఖ్యమంత్రి జగనన్న పాలనలో పేదలతో పాటు అన్ని వర్గాలకు మేలు జరిగిందని వైఎస్సార్‌సీపీ మండలాధ్యక్షుడు రవి యాదవ్ అన్నారు. గురువారం మండలంలోని మల్యాల గ్రామంలో పల్లెకు పోదాం కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీపీ మురళీకృష్ణారెడ్డి, సర్పంచ్ ఉమాదేవి, శాతనకోట సర్పంచ్ జనార్దన్‌గౌడ్, జేసీఎస్ కన్వీనర్ ఓంకార్‌రెడ్డి, ఎంపీటీసీలు, వైఎస్సార్‌సీపీ నాయకులు పాల్గొన్నారు.

జగనన్నతోనే రాష్ట్రాభివృద్ధి

కొత్తపల్లి: జగనన్నతోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యమవుతుందని జెడ్పీటీసీ సోమల సుధాకర్‌రెడ్డి, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ కె.సుధాకర్‌రెడ్డి అన్నారు. గురువారం మండల పరిధిలోని ఎదురుపాడు గ్రామంలో సర్పంచు షేక్.నాజియా, సూపరింటెండెంట్ సుబ్రహ్మణ్యం అధ్యక్షతన పల్లెకు పోదాం కార్యక్రమం నిర్వహించారు. ఎదురుపాడు గ్రామంలో అభివృద్ధికి రూ. 49,51,001, గడప గడపకు మనప్రభుత్వం ద్వారా రూ.20,00,000, గ్రామ సచివాలయాలు, ఇతర కార్యాలయాలకు రూ.74,30,000, రోడ్లు నిర్మించేందుకు రూ.5,00,000, ఇతర అభివృద్ధి పనులకు 9,00,000 రూపాయాలను ప్రభుత్వం ఖర్చుచేసిందన్నారు. కార్యక్రమంలో నాగంపల్లి సొసైటీ చైర్మన్ గౌరు జనార్దన్‌రెడ్డి, జేసీఎస్ మండల కన్వీనర్ పీ.నాగలక్ష్మీరెడ్డి, కో–ఆప్టేడ్ మెంబర్ మహమ్మద్ గౌస్, వైఎస్సార్‌సీపీ నాయకులు రహంతుల్లా, నారాయణరెడ్డి, రమేష్‌బాబు, మొల్ల బాషా, తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీతోనే అభివృద్ధి

మిడుతూరు : రాష్ట్రంలో వైఎస్సార్‌సీపీతోనే అభివృద్ధి సాధ్యమవుతుందని జెడ్పీటీసీ పర్వతం యుగంధర్‌రెడ్డి, సర్పంచ్ ఉషారాణి అన్నారు. గురువారం మండల పరిధిలోని నాగలూటి గ్రామంలో పల్లెకు పోదాం కార్యక్రమం నిర్వహించారు. గ్రామంలో సంక్షేమ పథకాలకు సంబంధించిన బోర్డును ఆవిష్కరించి వైఎస్సార్‌సీపీ జెండాను ఎగరవేశారు. ఇంటింటికీ తిరిగి సంక్షేమ పథకాల గురించి వివరించారు. కార్యక్రమంలో ఎంపీపీ మల్లు వెంకటేశ్వరమ్మ, సొసైటీ చైర్మన్ నాగతులసీ రెడ్డి, మండల కన్వీనర్ తువ్వా లోకేశ్వరరెడ్డి, మాజీ మార్కెట్ యార్డు చైర్మన్ తువ్వా శివరామకృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



తాటిపాడులో పార్టీ పతాకావిష్కరణ చేస్తున్న ప్రజాప్రతినిధులు, నాయకులు

మనస్సున్న మారాజు మన జగనన్న

పగిడ్యాల: పేద ప్రజలను అన్ని విధాలుగా ఆదుకుంటున్న మనస్సున్న మారాజు మన జగనన్న అని జెడ్పీటీసీ పుల్యాల దివ్య, పార్టీ మండల కన్వీనర్ పుల్యాల నాగిరెడ్డి అన్నారు. గురువారం మండలంలోని పగిడ్యాల సచివాలయం –3 పరిధిలోని సంకిరేణిపల్లెలో పల్లెకు పోదాం కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామ సర్పంచ్ ప్రభాకర్‌రెడ్డి అధ్యక్షతన గ్రామసభ నిర్వహించారు. ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలను ఎంపీడీఓ వెంకటరమణ చదివి వినిపించారు. కార్యక్రమంలో సచివాలయ కార్యదర్శి కోట్ల వెంకటేష్, పగిడ్యాల సర్పంచ్ పెరుమాళ్ల శేషన్న, వైఎస్సార్‌సీపీ నాయకులు జయచంద్రారెడ్డి, భూషిరెడ్డి తదితరులు ఉన్నారు.



సంకిరేణిపల్లెలో సంక్షేమ పథకాల బోర్డును ప్రదర్శిస్తున్న అధికారులు, ప్రజాప్రతినిధులు

అవినీతికి తావులేకుండా పాలన

జూపాడుబంగ్లా: అవినీతి, అక్రమాలకు తావులేకుండా ఇంటివద్దకే సంక్షేమ పథకాలిస్తున్న జగన్‌మోహన్‌రెడ్డి కావాలా, అవినీతి పాల్పడే బాబు పాలన కావాలా ప్రజలే నిర్ణయించుకోవాలని జెడ్పీటీసీ జగదీశ్వరరెడ్డి, ఎంపీపీ సువర్ణమ్మ, జేసీఎస్ మండల అధ్యక్షుడు నాగార్జునరెడ్డి, పార్టీ మండల అధ్యక్షుడు కృష్ణారెడ్డి, జిల్లా జాయింట్ సెక్రటరీ తిరుమలేశ్వరరెడ్డి అన్నారు. గురువారం మండలంలోని తాటిపాడు సచివాలయం వద్ద మానమ్మకం నువ్వే జగన్‌–పల్లెకు పోదాం కార్యక్రమాన్ని నిర్వహించారు. ముందుగా తాటిపాడు, భాస్కరాపురం గ్రామాలకు మంజూరైన సంక్షేమ పథకాల డిజిటల్‌బోర్డును ఆవిష్కరించారు. ఆయా గ్రామాలకు సంక్షేమ పథకాల ద్వారా రూ.26,76,15,044 నిధులను ప్రభుత్వం ఖర్చు చేసినట్లు తెలిపారు. నందికొట్కూరు మార్కెట్‌యార్డు చైర్‌పర్సన్ షేక్ రహత్ జబ్బార్, సర్పంచులు వంగల లక్ష్మీదేవి, గొల్ల మాధవి, పీఎం నాగిరెడ్డి, సొసైటీ చైర్మన్ వెంకటరమణ, నాయకులు తరుణ్‌కుమార్‌రెడ్డి, గొల్ల గోవిందు, గోపాల్‌రెడ్డి, గోకారి పాల్గొన్నారు.

మహానంది ఏజెన్సీ ఉద్యోగుల వేతనాల పెంపు?

మహానంది: మహానంది దేవస్థానంలో ఏజెన్సీ విభాగంలో పనిచేస్తున్న చిరుద్యోగులకు వేతనాలు పెంచేందుకు దేవదాయశాఖ అధికారులు ఆమోదం తెలిపినట్లు తెలిసింది. పారిశుద్ధ్య పనుల నిమిత్తం ప్రతి ఏడాది ఏజేన్సీల ద్వారా ఆలయంలో 65 మంది ఉద్యోగులు పనిచేస్తూ వస్తున్నారు. ప్రస్తుతం ఒక్కో ఉద్యోగికి నెలకు సుమారు రూ. 9,200 వరకు వేతనం ఇస్తున్నారు. అయితే ఏజెన్సీ ఉద్యోగులు ఇటీవల వేతనాలు పెంచాలని ఎథిక్స్ కమిటీ చైర్మన్, శ్రీశైలం ఎమ్మెల్యే శిల్పా చక్రపాణిరెడ్డి, ఈఓ కాపు చంద్రశేఖర్‌రెడ్డి, చైర్మన్ కొమ్మా మహేశ్వరరెడ్డిలను కలిసి వినతిపత్రాలు ఇచ్చారు. స్పందించిన ఎమ్మెల్యే శిల్పా చక్రపాణిరెడ్డి విషయాన్ని దేవదాయశాఖ కమిషనర్, ఇతర ముఖ్య అధికారుల దృష్టికి సమస్యను తీసుకెళ్లి కార్మికశాఖ చట్టం మేరకు వేతనాలు పెంచాలని విజ్ఞప్తి చేశారు. దీంతో ఉన్నతాధికారులు వేతనాల పెంపునకు ఆమోదం తెలిపినట్లు గురువారం తెలిసింది. ఒక్కొక్క ఏజేన్సీ ఉద్యోగికి నెలకు సుమారు రూ. 3వేల నుంచి రూ. 3,700 వరకు పెరగవచ్చని అధికారులు చెబుతున్నారు. ఈ విషయంపై ఈఓ చంద్రశేఖర్‌రెడ్డి మాట్లాడుతూ వేతనాల పెంచుతూ అధికారులు నిర్ణయాలు తీసుకున్నారని, త్వరలోనే ఉత్తర్వులు ఇవ్వనున్నారన్నారు.

రహదారి నిర్మాణానికి నిధుల మంజూరు

మిడుతూరు: మండల పరిధిలోని చెరుకుచెర్ల గ్రామం నుంచి బైరాపురం, తిమ్మాపురం, పారుమంచాల వరకు రహదారి నిర్మాణానికి రూ.6కోట్లు మంజూరైనట్లు తిమ్మాపురం సర్పంచు నాగస్వామి రెడ్డి, బైరాపురం సర్పంచు ఫణిభూషన్‌రెడ్డి తెలిపారు. గురువారం వారు మాట్లాడుతూ నంద్యాల – నందికొట్కూరు ప్రధాన రహదారి నుంచి చెరుకుచెర్ల గ్రామం మీదుగా పారుమంచాల వరకు రహదారి పూర్తిగా దెబ్బతిందని తెలిపారు. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం అధికారం చేపట్టిన తర్వాత నంద్యాల– నందికొట్కూరు ప్రధాన రహదారినుంచి చెరుకుచెర్ల గ్రామానికి దాదాపు రూ.రెండు కోట్లతో రహదారి పనులు పూర్తి చేశారన్నారు. ప్రస్తుతం చెరుకుచెర్ల గ్రామం నుంచి బైరాపురం, తిమ్మాపురం మీదుగా పారుమచాల వరకు 9 కి.మీల వరకు రోడ్డు నిర్మాణం పనులు జరగనున్నట్లు తెలిపారు. నిధులు మంజూరు చేసిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి, వైఎస్సార్‌సీపీ యువజన విభాగం రాష్ట్ర అధ్యక్షుడు బైరెడ్డి సిద్ధార్థరెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.

మహానందీశ్వరుడి సన్నిధిలో..

మహానంది: మహానందీశ్వరస్వామి సన్నిధిలో గురువారం తెలంగాణ రాష్ట్రానికి చెందిన ఐఏఎస్ అధికారి సంజయ్‌రావు పూజలు నిర్వహించారు. ఆలయ ఈఓ కాపు చంద్రశేఖర్‌రెడ్డి ఆధ్వర్యంలో ఎస్ఐ నాగేంద్ర ప్రసాద్, ఆలయ ఇన్‌స్పెక్టర్ చంద్రశేఖర్‌రెడ్డి వారికి స్వాగతం పలికారు. శ్రీ కామేశ్వరీదేవి సహిత మహానందీశ్వర స్వామి వార్లను దర్శించుకుని అభిషేకం, కుంకుమార్చన పూజలు చేపట్టారు. దర్శనం అనంతరం స్థానిక అలంకార మండపంలో వారికి స్వామి, అమ్మవారి తీర్థప్రసాదాలు అందించి వేదాశీర్వచనం చేశారు.



ఐఏఎస్ అధికారి సంజయ్‌రావును ఆశీర్వదిస్తున్న పండితులు

రాష్ట్రస్థాయి రగ్బీ పోటీల్లో ప్రతిభ



రగ్బీలో ప్రతిభ చూపిన విద్యార్థినిని అభినందిస్తున్న ప్రిన్సిపాల్, అధ్యాపకులు

నందికొట్కూరు: రాష్ట్ర రగ్బీ పోటీల్లో నందికొట్కూరు పట్టణ ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు ప్రతిభ చాటారని ప్రిన్సిపాల్ షేక్ షావలి తెలిపారు. గురువారం పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో రగ్బీ పోటీల్లో ప్రతిభ చాటిన విద్యార్థులను ప్రిన్సిపాల్, అధ్యాపకులు అభినందించారు. ఆయన మాట్లాడుతూ కర్నూలు పట్టణ సమీపంలోని ఆదర్శ జూనియర్ కళాశాలలో ఈ నెల 22వ తేదీన జరిగిన రాష్ట్రస్థాయి రగ్బీ పోటీల్లో ఉమ్మడి కర్నూలు జిల్లా జట్టు మూడో స్థానం సాధించిందన్నారు. ఇందులో తమ కళాశాలకు చెందిన ఎంపీహెచ్‌డబ్ల్యూ(ఎఫ్) సెకెండియర్ చదువుతున్న అయెషా సిద్ధిఖ, సెరికల్చర్ మొదటి సంవత్సరం చదువుతున్న ప్రశాంత్ జట్టుకు ప్రాతినిధ్యం వహించారని చెప్పారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ వనూర్‌వలి, పీడీ రియాజుద్దీన్, తదితరులు పాల్గొన్నారు.

కళ్లద్దాల పంపిణీ

పాములపాడు: మండలంలోని మిట్టకందాల, పాములపాడు జెడ్పీహెచ్ స్కూళ్ల విద్యార్థులకు గురువారం డాక్టర్ షేక్షావలి కంటి అద్దాలు పంపిణీ చేశారు. ఆయన మాట్లాడుతూ అక్టోబరు నెలలో వైఎస్ఆర్ కంటి వెలుగులో భాగంగా పాములపాడులో 220 మంది, మిట్టకందాలలో 142 మంది విద్యార్థులకు కంటి పరీక్షలు నిర్వహించినట్లు తెలిపారు. దృష్టి లోపం ఉన్న విద్యార్థులు 30 మందిని గుర్తించి వారికి కంటి అద్దాలు అందజేసినట్లు వివరించారు.



పాములపాడు జెడ్పీ హెచ్ఎస్‌లో కంటి అద్దాలు చూపుతున్న విద్యార్థులు

నందీశ్వరస్వామికి పూజలు

పగిడ్యాల: కార్తీక శుద్ధ ఏకాదశిని పురస్కరించుకుని మండల పరిధిలోని పడమర ప్రాతకోట,కాశీశ్వర, నందీశ్వరస్వామికి ఉమ్మడి కర్నూలు జిల్లా క్షయ వ్యాధి నిర్మూలన రిటైర్డ్ అధికారి డాక్టర్ మోక్షేశ్వరుడు ప్రత్యేక పూజలు చేశారు. గురువారం సాయంత్రం ఆయన కుటుంబ సమేతంగా దేవాలయాలకు చేరుకోగా పురోహితులు జగదీశ్వరయ్య స్వాగతం పలికి విశేష పూజలు నిర్వహించారు. అనంతరం పురోహితులు మాట్లాడుతూ ప్రతి శుక్రవారం కుంకుమార్చన, ప్రతి సోమవారం కార్తీక దీపోత్సవ వేడుక, అనుదినం సాయంత్రం గ్రామంలో స్వామి వారి పల్లకీ సేవ కార్యక్రమాలు ఉంటాయని వెల్లడించారు.

ఇళ్ల పట్టాలు ఇవ్వాలి

నందికొట్కూరు: 15 ఏళ్ల నుంచి పూరి గుడిసెల్లో నివాసం ఉంటున్న పేదలకు ఇంటి పట్టా ఇచ్చి ఆదుకోవాలని సీపీఐ(ఎంఎల్) న్యూ డెమోక్రసీ జిల్లా నాయకులు మజీద్‌మియ్యా, లాజరస్, పీడీఎస్‌యూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఆదిశేషు, రైతు కూలీ సంఘం నాయకుడు వెంకటేశ్వర్లు కోరారు. గురువారం పట్టణంలో మున్సిపల్ చైర్మన్‌కు వినతి పత్రం అందజేశారు. వారు మాట్లాడుతూ.. పట్టణంలోని బైరెడ్డి రాజశేఖర్‌రెడ్డి నగర్‌లో పేదలు 15 ఏళ్లుగా గుడిసెలు వేసుకుని జీవనం సాగిస్తున్నారన్నారు. వారికి ఇంటి పట్టా ఇచ్చి, పక్కా గృహం మంజూరు చేయాలన్నారు.

25న జిల్లా స్థాయి జూడో ఎంపిక పోటీలు

నందికొట్కూరు: ఈ నెల 25వ తేదీన ఉమ్మడి జిల్లా సబ్ జూనియర్ జట్టు ఎంపిక పోటీలు నిర్వహిస్తునట్లు జిల్లా జూడో సంఘం సీఈఓ శ్రీధర్ గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. నవనంది స్కూల్‌లో శనివారం ఉదయం 10 గంటలకు ఉమ్మడి జిల్లా జట్టు ఎంపిక పోటీలు జరుగుతాయన్నారు. క్రీడాకారులు ఆధార్ కార్డు, జనన ధ్రువీకరణ పత్రం, బోన్‌ఫైడ్ సర్టిఫికెట్ తప్పనిసరిగా తీసుకుని రావాలన్నారు. 2009, 2010, 2011 సంవత్సరాల్లోపు పుట్టిన వారు అర్హులని పేర్కొన్నారు. 12 నుంచి 15 సంవత్సరాలలోపు వయస్సు ఉండాలన్నారు. బాలుర విభాగంలో -30-35-40-45-50-55-60-66+66 కేజీలు, బాలికల విభాగంలో -28-32-36-40-44-48-52-(-)57+57 కేజీల కేటగిరీల్లో ఉంటాయన్నారు.

విగ్రహాల ఊరేగింపు

మిడుతూరు : మండల కేంద్రంలో ఈనెల 24న నిర్వహించే విగ్రహాల ప్రతిష్ఠలో భాగంగా గురువారం దేవతా విగ్రహాలకు ప్రత్యేక పూజలు నిర్వహించి గ్రామంలో ఊరేగించారు. ఆలయ అర్చకులు బాలక్రిష్ణశర్మ ఆధ్వర్యంలో పూజలు చేపట్టారు. కార్యక్రమంలో భక్తులు, గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో ఒకరికి గాయాలు

మహానంది : నంద్యాల –ఆత్మకూరు మార్గంలో బండిఆత్మకూరు మండలం పార్నపల్లె వద్ద గురువారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒకరు గాయపడ్డారు. నంద్యాల నుంచి వెలుగోడుకు వెళ్తున్న కారు.. శ్రీశైలం నుంచి నంద్యాలకు వస్తున్న బైకు ఢీకొన్నాయి. ఈ ఘటనలో బైకుపై వెళ్తున్న మాచెర్లకు చెందిన అశోక్‌కుమార్‌రెడ్డికి తీవ్ర గాయాలు అయ్యాయి. వెంటనే స్థానికులు చికిత్స నిమిత్తం 108లో నంద్యాల ఆసుపత్రికి తరలించారు.

జగజ్జననీ దీక్ష విరమణ

నంద్యాల(వ్యవసాయం): శ్రీజగజ్జననీ మండల దీక్ష విరమణ కార్యక్రమం గురువారం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. 41రోజుల పాటు నియమ నిష్ఠలతో దీక్ష కొనసాగించిన మాలధారులు ముందుగా జగజ్జననీ బంధంతో పట్టణంలో ఊరేగింపుగా శ్రీచక్రనగర ప్రదక్షిణ నిర్వహించా రు. అనంతరం జగజ్జననీ ఆలయంలో నిర్వహిస్తున్న కండీ యాగంలో పాల్గొని హోమగుండంలో జగజ్జననీ మాతకు బంధం సమర్పించారు.

బస్సుయాత్రకు భారీగా తరలిరావాలి

ఆత్మకూరు: పట్టణంలోని గౌడ్‌సెంటర్‌లో శుక్రవారం నిర్వహిస్తున్న సామాజిక సాధికార బస్సుయాత్రకు అన్ని వర్గాల ప్రజలు భారీగా తరలివచ్చి విజయవంతం చేయాలని ఎమ్మెల్యే శిల్పా చక్రపాణిరెడ్డి పిలుపునిచ్చారు. పట్టణంలోని వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో గురువారం ఏర్పాటు చేసిన పార్టీ కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి బడుగు, బలహీన వర్గాల ప్రజలకు పెద్ద పీట వేశారని, అన్ని వర్గాలకు సముచిత స్థానం కల్పించారని చెప్పారు. రాష్ట్రంలో నవరత్న పథకాల ద్వారా ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందజేశారన్నారు. పదవుల్లో మహిళలకు 50 శాతం కేటాయించి సముచిత స్థానం కల్పించారని చెప్పారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.



కార్యకర్తలతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే శిల్పా

సీఎం జగన్‌కు విశేష ఆదరణ



మహానందిలో బనగానపల్లె ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి

మహానంది: కుల, మత, రాజకీయాలకు అతీతంగా అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందిస్తున్న సంక్షేమ సారథి సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి ప్రజల్లో విశేష ఆదరణ ఉందని బనగానపల్లె ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి అన్నారు. మహానంది ఆలయ సూపరింటెండెంట్ ఓంకారం వెంకటేశ్వరుడు కుమారుడి వివాహానికి హాజరయ్యేందుకు గురువారం మహానందికి వచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంతోనే పేదలు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతున్నారన్నారు. అర్హతే ప్రామాణికంగా పారదర్శకంగా పథకాలు అందిస్తూ పేదల ఆర్థికాభివృద్ధికి పాటుపడుతున్నారని కొనియాడారు. ప్రజా సాధికార యాత్ర విజయవంతమే అందుకు నిదర్శనమని చెప్పారు.

శ్రీగిరిలో కార్తీక శోభ



నృత్యప్రదర్శనలో కళాకారులు



కార్తీకదీపాలను వెలిగిస్తున్న మహిళ

శ్రీశైలంటెంపుల్: ఇలకైలసమైన శ్రీశైల మహాక్షేత్రం కార్తీకమాసాన్ని పురస్కరించుకొని గురువారం శివనామస్మరణతో మారుమోగింది. ఉభయ తెలుగు రాష్ట్రాల నుంచే కాకుండా ఇతర రాష్ట్రాల నుంచి సైతం కార్తీకమాసం పరమేశ్వరుడిని దర్శించుకునేందుకు భక్తులు బారులు తీరారు. వేకువజామునే భక్తులు పుణ్యస్నానాలు ఆచరించి, కార్తీక దీపాలు వెలిగించి స్వామిఅమ్మవార్ల దర్శనానికి తరలివచ్చారు. భక్తుల రద్దీతో ఆలయ ఉచిత, శీఘ్ర, అతిశీఘ్ర దర్శన క్యూలైన్లు పూర్తిగా నిండిపోయాయి. క్యూ కంపార్ట్‌మెంట్లలో ఎటువంటి ఇబ్బందులు లేకుండా మంచినీరు, బిస్కెట్లు, అల్పాహారం అందజేస్తున్నారు. భక్తులందరికీ సౌకర్యవంతమైన దర్శనం కల్పించేందుకు గర్భాలయ, సామూహిక అభిషేకాలను రద్దు చేశారు. భక్తులు ఎక్కువ సమయం వేచి వుండకుండా త్వరితగతిన దర్శనానికి అనుమతిస్తున్నారు. వేకువజామున 4.30 నుంచి సాయంత్రం 4గంటల వరకు, అలాగే సాయంత్రం 5.30 నుంచి రాత్రి 11గంటల వరకు భక్తులను దర్శనానికి అనుమతిస్తున్నారు. భక్తులు కార్తీక దీపారాధన చేసుకునేందుకు వీలుగా ఆలయం ఎదురు గంగాధర మండపం వద్ద, ఉత్తర మాఢవీధిలో ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. కార్తీకమాసాన్ని పురస్కరించుకుని దేవస్థానంతో పాటు బెంగళూరుకు చెందిన జాతీయ, సాంస్కృతిక పరిశోధన, శిక్షణ సంస్థ సంయుక్త నిర్వహణలో పలు సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేశారు.

రూ.1.50 కోట్లతో ఆలయ నిర్మాణం



తుదిదశలో ఉన్న కల్యాణ మండపం



ప్రారంభానికి సిద్ధగా ఉన్న ఆలయం, వసతిగదులు

జూపాడుబంగ్లా: మండలంలోని పారుమంచాల గ్రామంలో రూ.1.50కోట్ల దేవదాయ, ధర్మదాయశాఖ అధ్వర్యంలో నూతన శ్రీసీతారామాంజనేయస్వామి ఆలయాన్ని నిర్మించారు. ఆలయ నిర్మాణంతో పాటు కల్యాణ మండపం, వసతిగదుల నిర్మాణం పూర్తయ్యింది. డిసెంబర్ 3 నుంచి గర్భగుడిలో స్వామివారి విగ్రహ ప్రతిష్ఠ, ఆలయం, కల్యాణ మండపం, వసతిగదుల ప్రారంభం వేడుకలు నిర్వహించనున్నట్లు గ్రామస్తులు తెలిపారు.

గ్రామ నడిబొడ్డున నూతన ఆలయ నిర్మాణంతో గ్రామస్తులు కల్యాణ వేడుకలు నిర్వహించుకోవడానికి వసతిగా ఉంటుందని ఆనందం వ్యక్తం చేస్తున్నారు.